జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, ఏప్రిల్ 28, 2024 పేజీలు : 7

## సైబర్ మోసాలు చేపిస్తున్న ముఠా అరెస్ట్



**ఇండియ ఫోన్ నంబర్స్ కి కాల్ చేసి సైబర్ మోసాలు పాల్పడుతున్న ముఠా**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి): కంబోడియా దేశంలో చైనీస్ సంబంధించిన కంపెనీలో సైబర్ మోసాలు చెపిస్తున్న జగిత్యాల జిల్లా కొడిమ్యాలకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోకు చెందిన సదాకత్ మహారాష్ట్రలోని పూణేకు చెందిన అబిద్ అన్సారీ, దుబాయిలోని షాధాబ్ లను సిరిసిల్ల పోలీసులు పట్టుకుకొని, వారి వద్ద నుండి ఆపిల్ మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. ఇండియన్ ఎంబసీ ద్వారా కంబోడియా పోలీసుల సహాయంతో సోదాలు చేసి బాధితుడిని రక్షించారు. కంబోడియాలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఇండియ ఫోన్ నంబర్స్ కి కాల్ చేసి సైబర్ మోసాలకు ముఠా మిగతా 2లో..

6 గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే

## పోటీ నుండి తప్పుకుంటా



- డేట్, టైం, వేదిక మీరే నిర్ణయించండి..
- నిరూపించకపోతే కాంగ్రెస్ అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?
- కేసీఆర్.. అన్య మతస్తుల ముందు అక్షింతలు, ప్రసాదాన్ని హేళన చేస్తావా?
- కుహనా లౌకిక వాదులారా... మీ నోళ్లు ఎందుకు మూతపడ్డయ్?
- హిందుగాళ్లు..బొందుగాళ్లంటే నీ పార్టీని బొందపెట్టిన చరిత్ర కరీంనగర్ ప్రజలది
- దేవుడిని నమ్మని నీ కొడుకును గుడిమెట్ల ముందు మోకరిల్లేలా చేసిన చరిత్ర హిందువులది
- అసలు శ్రీరాముడంటే మీకెందుకంత కసి?
- బీఆర్ఎస్ ను బొందపెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై విరుచుకుపడ్డ బండి సంజయ్
- సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన పలువురు నేతలు

2లో..

## పద్మశాలిలను రాజకీయంగా వాడుకున్నారు

- 26 వేయిల పవల్ లూమ్స్, కార్మికులకు ఎలాంటి ఉపాధి చూపలేదు
- బిజెపి ప్రభుత్వ చేనేత బట్టపై 12 శాతం జీఎస్టీ వేసింది
- బతుకమ్మ చీరెలు బిల్లులు గత బిఆర్ఎస్ సర్కార్ చెల్లించలేదు
- పాత పవర్ లూం తీసివేసి కోత్తవి ఏర్పాటు చేస్తాం
- నాలుగు నెలల్లో ఐదుగురు కార్మికులకు చనిపోవడం బాధాకరం
- ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత కార్మికులకు కొత్త పాలసి తీసుకొస్తాం
- ఆధునిక అంత్రాలుర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం
- ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సిరిసిల్లలో పద్మశాలి కమ్యూనిటీకి ఎమ్మెల్యే, ఎంపీలు చేసిందేమిలేదు

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఎమ్మెల్యే, ఎంపీలు సిరిసిల్లలో పద్మశాలి కమ్యూనిటీకి ఏం చేయలేదన్నారు. 26 వేల పవల్ లూమ్స్, కార్మికులకు ఎలాంటి ఉపాధి చూపెట్ట లేదన్నారు. పద్మశాలిలను రాజకీయంగా వాడుకున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ చేనేత బట్టపై 12 శాతం జీఎస్టీ వేసిందన్నారు. బతుకమ్మ చీరెలు బిల్లులు గత బిఆర్ఎస్ సర్కార్ చెల్లించలేదన్నారు. పాత పవర్ లూం తీసివేసి కోత్తవి ఏర్పాటు చేస్తామని, గత నాలుగు నెలల్లో ఐదుగురు కార్మికులకు మిగతా 2లో..



## సీఎం రేవంత్ కు ఓటమి భయం పట్టుకుంది

బీజేపీ, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్స్... తిట్లులేకుంటే దేవుడి మీద ఒట్టు



ప్రజాజ్యోతి,కరీంనగర్ బ్యూరో: సీఎం రేవంత్ కు ఓటమి భయం పట్టుకుందని అ టెన్షన్ లో ఏం మాట్లాడుతున్నాడో మతి లేకుండా మాట్లాడుతున్నాడని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కరీంనగర్ లో రోడ్ షో నిర్వహించాడు. ఇంటింటా ప్రచారం చేశారు. ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను అత్యంత మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీజేపీ తో రేవంత్ రెడ్డి మ్యాచ్ ఫిక్స్ పెట్టుకున్నాడని ఆరోపించారు. ఇప్పుడు కరీంనగర్ లో కూడా అదే జరిగిందని అన్నారు. కరీంనగర్ లో కాంగ్రెస్ కు అభ్యర్థి దొరకని పరిస్థితి చూశామని అన్నారు. బల హీనున్ని పెట్టి ఓడిపోయే అభ్యర్థిని పెట్టి కుట్ర చేశాడని అన్నాడు. ఇది మ్యాచ్ ఫిక్స్ లో భాగమే అన్నాడు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఏమి చేయలేదన్నారు. కేంద్రంలో మిగతా 2లో..

## ఇది నా జన్మభూమి

- ఇక్కడ కాలు పెడితే మనసు పులకరిస్తుంది..
- జగపతిరావు తనయుడిగా అవకాశం ఇస్తే.. ఆయనలాగే అభివృద్ధి చేస్తా
- గెలిచాక విద్యార్థుల కోసం విశ్వ విద్యాలయాలు.. నిరుద్యోగుల కోసం టెక్ టేల్స్ లాంటి కంపెనీలను తీసుకొస్తా
- కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల



ప్రజాజ్యోతి,కరీంనగర్,బ్యూరో: "చొప్పదండి నా సొంత నియోజకవర్గం.. ఇక్కడ కాలు పెడితే నా మనసు పులకరిస్తుంది.. జగపతి రావు తనయుడిగా నేను మీకు సుపరిచితుడ్ని.. కరీంనగర్ కు సేవ చేస్తానని నేను ఆయనకు ఒట్టు వేశాను.. మీరు ఒక అవకాశం ఇస్తే కరీంనగర్ ను కోహినూరు వజ్రంలా తయారు చేస్తా" అని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు భావోద్వేగ ప్రసంగం చేశారు. చొప్పదండి మిగతా 2లో..

## 6 గ్యారంటీలను అమలు చేసినట్లు నిరూపిస్తే
# పోటీ నుండి తప్పుకుంటా

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: రుణమాఫీపై సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల తీరుపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎంపీ బండి సంజయ్ కుమార్ విరుచుకుపడ్డారు.6 గ్యారంటీల అమలుపై చర్చ జరగకుండా ప్రజల ద్రుష్టిని మళ్లించేందుకు ఇరు పార్టీల నేతల డ్రామాలాడుతూ మీడియాలో బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని మండిపడ్డారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలకు బండి సవాల్ విసిరారు.'వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు.. అయినా వాటిని అమలు చేసినట్లు పచ్చి అబద్దాలాడుతున్నారు. నేను మీకు సవాల్ చేస్తున్నా. వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే నేను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమే. నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు తన సవాల్ ను స్వీకరించి డేట్, టైం, వేదిక నిర్ణయిస్తే.. వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. శనివారం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సోదరుడు కోడూరు మహేందర్ గౌడ్ తోపాటు తెలంగాణ ఉద్యమకారులు కుమార్ తదితరులు తమ అనుచరులతో కలిసి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయా నేతలతోపాటు మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్ లతో కలిసి మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్న మాజీ ఎమ్మెల్యే సోదరుడు, కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కోడూరు మహేందర్ గౌడ్, మెతుకు భాస్కర్, చామనపల్లి సురేందర్ సహా పలువురు పర్టీలో చేరడం సంతోషంగా ఉంది. వారందరికీ బీజేపీ పక్షాన సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాంఅని అన్నారు. దేశంలోని అన్ని మతాలు, వర్గాలను సమానంగా చూడాలన్నదే బీజేపీ విధానం. కానీ బీజేపీ ఏది మాట్లాడినా మతతత్వమని ముద్రవేసే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇతర మతస్తుల ముందు హిందూ మతాన్ని హేళన చేసేలా మాట్లాడటం సిగ్గు చేటు. ఓట్ల కోసం సనాతన ధర్మాన్ని, హిందూ సంస్కృతి, సాంప్రదాయాలను కించపరుస్తారా? అసలు వీళ్లు హిందువులేనా? మాట్లాడితే అయోధ్య అక్షింతలను కించపరుస్తున్నరు. అసలు రాముడంటే ఎందుకంత కసి? రాముల వారి అక్షింతలను, ప్రసాదాన్ని కూడా కించపరుస్తారా? ఒకాయన రేషన్ బియ్యం అంటారు.. నిన్న కేసీఆర్ 'అక్షింతలు పంచితే, తీర్ధ ప్రసాదాలు పంచితే కడుపు నిండుతదా? కరెంట్, నీళ్లు వస్తయా? అంటున్నాడు. జీహెచ్ఎంసీ ఎన్నికల టైంలో.. నీ బూతు(నమస్తే తెలంగాణ) పేపర్ లో కేసీఆర్ నిఖార్సైన హిందువుని నిలువెత్తు బొమ్మ వేయించుకుని ఓట్లడిగినవ్. మరి ఆనాడు పంచిన అక్షింతలు ఏమిటి? ఆనాడు నువ్వు పంచిన ప్రసాదమేంది? మీరు కలిపితేనే అక్షింతలు, మీరు పంచిందే ప్రసాదమా? ఇతరులు అదే పని చేస్తే తప్పా? ఇతర మతస్తుల ముందు మన మతాన్ని కించపరుస్తవా? నీలాంటోడా దేశ ప్రధాని అయితే.. పాకిస్తాన్ లో టోపీలను చూసి భారత్ ను కూడా పాకిస్తాన్ లో కలుపుతానంటాడేమో గతంలో హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే కరీంనగరోళ్లు నీ పార్టీని బొంద పెట్టిర్రు.. దేవుడిని నమ్మని నీ కొడుకు ఇట్లనే దేవుడిని కించపర్చేలా మాట్లాడితే.. అహంకారాన్ని దించి గుడి మెట్ల ముందు మోకరిల్లేలా చేసిన చరిత్ర హిందువులది. ఇప్పుడు నీ వంతు వచ్చినట్లుంది. ప్రజలందరూ కలిసి పంచుకున్న అక్షింతలు, ప్రసాదాన్ని కించపరుస్తవా? కుహాన లౌకిక వాదులారా... హిందూ మతాన్ని, దేవుడి అక్షింతలు, ప్రసాదాన్ని చులకన చేస్తుంటే మీరెందుకు స్పందించడం లేదు? ఇదంతా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పొలిటికల్ డ్రామాలాడుతున్నరు.. ఒకాయన పంద్రాగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తానని అంటుంటే... ఇంకోకాయన సాధ్యం కాదు... రాజీనామా చేస్తానని మీడియాలో బ్రేకింగుల కోసం ఇద్దరూ కలిసి డ్రామాలాడుతూ 6 గ్యారంటీలపై ప్రజల ద్రుష్టిని మళ్లించేందుకు యత్నిస్తున్నారు. వాళ్లిద్దరికీ నేను సవాల్ చేస్తున్నా.అసెంబ్లీ ఎన్నికల్లో వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మేనిఫెస్టో బైబిల్, ఖురాన్, భగవద్గీత అని మోసం చేశారు.. ఇప్పుడేమో 6 గ్యారంటీలను అమలు చేశామని అబద్దాలాడుతున్నారు... మీరు 1. మహిళలకు తులం బంగారం, స్కూటీతోపాటు నెలనెలా రూ.2500 బ్యాంకులో జమ చేసినట్లు, 2. ఆసరా పెన్షన్లను రూ. 4వేలు ఇస్తున్నట్లు 3. ఇల్లులేనోళ్లకు జాగా, రూ.5 లక్షలిస్తున్నట్లు, 4.రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇచ్చినట్లు 5. రుజువు చేస్తే నేను పోటీ నుండి తప్పుకునేందుకు నేను సిద్ధం. మీరు నిరూపించకుంటే 17 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?... ఈ సవాల్ కు స్వీకరించే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా? అభ్యర్థుల ఉప సంహరణకు ఎల్లుండి చివరి తేదీ. ఆలోపు నిరూపిస్తే నేను పోటీ నుండి తప్పుకుంటా.. ఎన్నికల్లోపు నిరూపించినా సరే.. నేనే స్వయంగా కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తా... దమ్ముంటే నా సవాల్ కు స్పందించాలి... మీకు నిజంగా బైబిల్, ఖురాన్, భగవద్గీత మాదిరిగా మేనిఫెస్టో పవిత్రమైనదైతే... ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి. ప్రజల ముందు ఆధారాలతోసహా నిరూపించాలి. డేట్, టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి. అమర వీరుల స్థూపం వద్దకైనా వస్తా... సర్దార్ పటేల్ విగ్రహం వద్దకైనా..భాగ్యనగర్ అమ్మవారి ఆలయం వద్దకైనా సరే... ఎక్కడికైనా వచ్చేందుకు నేను సిద్దంగా ఉన్నానని తెలిపారు..

# సైబర్ మోసాలు చేపిస్తున్న ముఠా అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

పాల్పతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కార్యాలయానికి నాలుగు రోజుల క్రితం సిరిసిల్ల పట్టణం పెద్దూర్ గ్రామానికి చెందిన అతికం లక్ష్మీ అనే మహిళ తన కొడుకు అతికం శివ ప్రసాద్ జగిత్యాల జిల్లా కోడిమ్యాల గ్రామానికి చెందిన కంచర్ల సాయి ప్రసాద్ అనే ఏజెంట్ కి 1,40,000 రూపాయలు ఇచ్చి కాంబోడియా దేశానికి వెళ్లడని, శివ ప్రసాద్ మొబైల్ నెంబర్ తీసుకొని వాట్సప్ ద్వారా మాట్లాడగా, ఇక్కడ చైనీస్ కి చెందిన కంపెనీలో శివ ప్రసాద్ పాస్ పోస్ట్ తీసుకొని, సైబర్ నేరాలు చెపిస్తున్నారని, తన లాగా ఇక్కడ భారతదేశంకి సంబంధించిన 500 నుంచి 600 మంది బాధితులు ఉన్నారని తెలిపాదన్నారు. వీరందరి తో కాల్ సెంటర్ లాగా ఏర్పాటు చేసి ఇండియన్ ఫోన్ నంబర్స్ ఇచ్చి లాటరీ ఫ్రాడ్స్, జాబ్ ఫ్రాడ్స్, టాస్క్ లు ఇచ్చి ఈ టాస్క్ లు చేస్తే అధికమొత్తంలో డబ్బులు వస్తాయని సైబర్ మోసాలు చేయాయిస్తున్నారని తెలపడం జరిగిందన్నారు.వెంటనే సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, కంబోడియాలో ఉన్న ఇండియన్



ఏంబాసి అధికారులతో మాట్లాడి, బాధితుని యెక్క డీటెయిల్స్ షేర్ చేయడం జరిగిందన్నారు. అక్కడి లోకల్ పోలీస్ ల సహాయంతో రేస్కు చేసి శివ ప్రసాద్ కాపాడడం జరిగిందని అన్నారు. శివ ప్రసాద్ రెండు రోజుల లోపు ఇండియాకు చేరుకుంటారని,అదేవిధంగా అక్కడ ఉన్న బాధితులని కాపాడి ఇండియా కి పంపించడం జరుగుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లాకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్ పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకొని విచారించగా, 10,000 రూపాయలు కమిషన్ తీసుకొని లక్నోకి చెందిన సదాకత్ అనే వ్యక్తికి పంపగా, ప్రస్తుతం మాల్దీవీస్ లో ఉంటున్నడని తెలిపారు. అతను 10,000 రూపాయల కమిషన్ తీసుకొని పూణేలో ఉన్న అబిద్ ఆన్సరీకి పంపగా, వీరి వెనుక ఉన్న బీహార్ రాష్టానికి చెందిన ప్రస్తుతం దుబాయ్ లో ఉంటున్న షాదబ్ అనే వ్యక్తికి పంపగా, షాదబ్ కంబోడియా దేశానికి పంపుతాడని తెలిపారు. వీరిలో జగిత్యాల జిల్లాకు చెందిన కంచర్ల సాయి ప్రసాద్ ని, పూణేలో ఉన్న అబిద్ ఆన్సరీని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, మిగతా ఇద్దరిని త్వరలో పట్టుకోవడం జరుగుతున్నారు. సైబర్ సెక్యూరిటీ సహాయంతో ఈ కేసును ఛేదించడం జరుగుతుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్యోగ, ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెన్సీల మాత్రమే ఆశ్రయించాలని ఎస్పీ కోరారు. జిల్లాలో ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారి కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అధికారి ఫోన్ నెంబర్ 8712656411 కి నేరుగా ఫోన్ కాల్ ద్వారా పిర్యాదు చేస్తే ఆ పిర్యాదు పై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ రఘుపతి, టాస్కోఫర్స్ సిఐ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఇది నా జన్మభూమి

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గం పరిధిలోని కొడిమ్యాల్, గంగాధర, బోయినపల్లి మండల కేంద్రాల్లో కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా మండలాల్లో రోడ్ షోలు నిర్వహించిన అనంతరం కార్నర్ మీటింగుల్లో ప్రసంగించారు. కాంగ్రెస్ బీఫామ్ తీసుకున్న తర్వాత తొలిసారిగా సొంత నియోజకవర్గంలో ప్రచారానికి వచ్చిన రాజేందర్ రావుకి కొడిమ్యాల్ కాంగ్రెస్ శ్రేణులు, మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మంగళ హారతులు, మూడు రంగుల జెండాలు, బెలూన్స్ తో భారీ ర్యాలీ నిర్వహించి, టపాసులు కాల్చుతూ ఆప్యాయంగా ఆహ్వానించారు. ఎంపీ అభ్యర్థిగా చొప్పదండి నియోజకవర్గానికి చెందిన మొదటి వ్యక్తి కావడం వల్ల తమ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని పలువురు బహిరంగంగానే ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ చొప్పదండి తన సొంత నియోజకవర్గం అని, తన తండ్రి జగపతిరావు నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాలు చూరాగొన్నారని, గత ఏడాది తన తండ్రి మరణానికి ముందు కరీంనగర్ ప్రజలకు సేవ చేయాలని తనతో ఒట్టు వేయించుకున్నాడని గుర్తు చేసుకున్నారు. తన తండ్రి కోరిక మేరకు తాను కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నానని, ఒకసారి ఆశీర్వదించి తనను గెలిపిస్తే తన తండ్రి కోరిక తీరటంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు పోరాడుతానని హామీ ఇచ్చారు. ఎంపీ నిదుల రూపంలో వచ్చే 25 కోట్లతో పాటు, తాను సొంతంగా కొన్ని ప్రణాళికను రూపొందించుకున్నానని, సొంత నిధులతో వాటిని కూడా కచ్చితంగా అమలు చేసి తీరుతానని హామీ ఇచ్చారు. ఇక తనను ఎంపీగా గెలిపిస్తే విద్యార్థుల భవిష్యత్తు కోసం ఐఐటి, నవోదయ, సైనిక్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం, నిరుద్యోగుల కోసం టెక్స్ టైల్స్, సామాన్య ప్రజానీకం కోసం రైల్వే లైన్లు, రైల్వే స్టేషన్ ల అభివృద్ధి తదితర కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇక గతంలో పని చేసిన ఎంపీలు ఇద్దరు అవినీతిపరులేనని, బోయినపల్లి వినోద్ కాళేశ్వరం సబ్ కాంట్రాక్ట్ నిధులతో ఎన్నికల్లో గెలవాలని



చూస్తే, గడిచిన ఎన్నికల ప్రచారంలో పేద అభ్యర్థినంటూ ఓట్లు అభ్యర్థించిన బండి సంజయ్ నేడు వందల కోట్లు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తాను చేసిన అక్రమాలను చూసి పార్టీ పరువు పోతుందనే భయంతోనే బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించారని ఆరోపించారు. ఒక చిన్న మచ్చ కూడా లేని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రమాణ స్వీకారం చేసిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీలను ప్రారంభించి, ఇప్పటికే 5 హామీలను విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ఇక ఎన్నికల కోడ్ ముగియగానే మహిళలకు 2500, పింఛన్ 4000, వర్షాకాలంలోపు వరి రైతులకు 500 బోనస్, పంద్రాగస్ట్ లోపు 2 లక్షల రుణ మాఫీ చేసి తీరుతామన్నారు. ఇప్పటికే బీజేపీ మీద విపరీతమైన వ్యతిరేకత వచ్చిందని, దేవుడు బొమ్మను చూపించి ఓట్లు అడిగితే వేయొద్దని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని, తనను ఎంపీగా గెలిపిస్తే రాహుల్ ని ప్రధానిని చేసుకొని జిఎస్టి రూపంలో జనాల నుంచి వసూలు చేస్తున్న పనులను 18 నుంచి 12 శాతానికి కుదించుకొని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించుకొని రామరాజ్యాన్ని సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమాల్లో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఒకే నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ కు ఓటమి భయం పట్టుకుంది

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం ఉన్నా ఒక్క అభివృద్ధి పనులు చేయలేదన్నారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ లో రూ.1000 కోట్లు తెచ్చింది వినోద్ కుమార్ అన్నాడు. కరీంనగర్ కు రైల్వే తెచ్చింది వినోద్ కుమార్ అన్నాడు. కరీంనగర్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరారు. సీఎం మతిమరుపు లేదా అతి తెలివి తో మాట్లాడుతున్నాడని సంక్షేమం, అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు తో సెంటిమెంట్ చెలగాటం ఆడుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమం



లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణా రావు, నగర మేయర్ సునీల్ రావు, చల్ల హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిలను రాజకీయంగా వాడుకున్నారు

మొదటిపేజీ తరువాయి..

చనిపోవడం భాధకరం అన్నారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత మా ప్రభుత్వం కార్మికులకు కొత్త పాలసి తీసుకొస్తామన్నారు. రెండు పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నారని, మా పార్టీ నేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అన్నారు. ఆధునిక అంత్రాలుర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. అనంతరం రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఏఐసీసీ ఇంఛార్జి ధిపాదాస్ మున్షీ ,ఏఐసిసి సెక్రెటరీలు రోహిత్ చౌదరి, విష్ణు నాథ్ సిరిసిల్లలో జరుగుతున్న పరిణామాలు నేతన్నలతో మాట్లాడడానికి వచ్చారన్నారు. ఆత్మహత్యలు దురదృష్టకరం అని, బీజేపీ, బీఆర్ఎస్ లు శవ రాజకీయాలు చేస్తున్నాయన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆత్మహత్యలు వద్దని, బతకడం ముద్దు అని చెప్పానని తెలిపారు. మా ప్రభుత్వం మిద మీరు పెట్టిన బకాయిలు తీరుస్తున్నామన్నారు. రాజకీయాలు ఎప్పుడైనా చేయచ్చు .ముందు నేతన్నల కు ధైర్యంగా ఉంచే ప్రయత్నం చేస్తాం అన్నారు. ఈరోజు బాధిత కుటుంబాలను పరమర్శించామని, మీ ప్రభుత్వం కి కేవలం బతుకమ్మ చీరల మీదే ద్యాస ఉండేదన్నారు. జీఓ నంబర్ 1 ద్వారా బట్టలు ఆర్డర్ ఇవ్వడానికి గతంలో కంటే అదనంగా ఇచ్చేలా మా పాలసీ ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఉండడం వల్ల ఆగిందని, ప్రభుత్వం మంచి పాలసీ తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా ఉన్నారన్నారు. ప్రొడక్ట్ పెంచుతామని, వారికి అధిక పని కల్పిస్తామన్నారు. సిరిసిల్ల వస్త్రాలకు మార్కెటింగ్ చేయడానికి అవసరమైతే హైదారాబాద్ లో ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తామన్నారు. చనిపోయిన కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ప్రతిపక్షాలకు బాధ్యత లేదా అన్నారు. పార్లమెంట్ సభ్యుడు స్పందించరని, చేనేత మీద 12 శాతం జీఎస్టీ విధించారన్నారు. ఈ 5 సంవత్సరాల్లో బండి సంజయ్ చేనేత కార్మికులకు ఏం చేశారో చెప్పాలన్నారు. అది శ్రీనివాస్, మేము బలహీన వర్గాల నుండి వచ్చామని, వారి సమస్యలు తెలుసన్నారు. గతంలో 12 వేల అంత్యోదయ కార్డులు ఉండేవని, వాటిని ఎందుకు రద్దు చేశారన్నారు. అవి ఉంటే ఇప్పుడు 35 కిలోల బియ్యం వచ్చేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, దయచేసి ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు. ప్రతిపక్షాలకు చెబుతున్న ఇది మీరు చేసిన తప్పు నాలుగు నెలల్లో మేము వచ్చి చేసిన దానిలో ఇది జరగలేదన్నారు. మీ విధానాలు సరైనవి లేక పోవడం వల్లే ఈరోజు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బీజేపీ, బీఆర్ఎస్ లను విమర్శించారు.



## పెద్దాపూర్ మల్లన్న స్వామికి మొక్కులు చెల్లించుకున్న ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి) : కోరుట్ల నియోజకవర్గం పెద్దాపూర్ గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ మల్లన్న స్వామికి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్ కుమార్ శనివారం మొక్కలుచెల్లించుకున్నారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుతో కలిసి గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్, జువ్వాడి కృష్ణారావు లతోపాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టిలింగం, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విజయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు జె ఎన్ వెంకట్,చెన్నమనేని శ్రీనివాసరావు, నేరెళ్ల దేవేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 138వ మే డే ను జయప్రదం చేయండి

**ఏఐటియుసి నాయకుడు ఉస్మాన్**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో కార్మికుల తో కలిసి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 138వ మే-డే సందర్భంగా మే-డే వాల్ పోస్టర్, కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. అనంతరం ఏఐటీయూసీ నాయకుడు ఎండి ఉస్మాన్ మాట్లాడుతూ 4 లేబర్ కోడ్ లు రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులను అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలి అలాగే గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆటో, హమాలి, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టానికి తేవాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు10 లక్షల ప్రమాద బీమా ప్రకటించాలని కోరారు. అదేవిధంగా 5000 పెన్షన్ చెల్లించాలన్నారు. డిజిటల్ పెట్రోల్ నిత్యవసర ధరలపై జీఎస్టి తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామిల్ల రాంబాబు, మున్సిపల్ కార్మికులు శ్రీకాంత్, లక్ష్మణ్, మహేష్, రాజశేఖర్, శంకరమ్మ, గంగారాం, సురేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు వాడుతున్న విద్యుత్ పోల్స్ వివరాలు అందజేయాలి

**టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -27: ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు వాడుతున్న విద్యుత్ పోల్స్ వివరాలను అందజేయాలని టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శనం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ విద్యుత్ సంస్థ వారి పోల్స్ వాడుతున్నందున ఒక్కో పోల్ కు పట్టణ ప్రాంతాలలో 20 రూపాయలు, గ్రామీణ ప్రాంతాలలో 15 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, సంబంధిత సెక్షన్ ఆఫీసుకు వచ్చి ఎన్ని పోల్స్ పై ఇంటర్నెట్ సర్వీస్ వాడుతున్నారు తెలియజేయాలని, విద్యుత్ సిబ్బందితో కలిసి ఉమ్మడి సర్వేలో పాల్గొని సరైన పోల్స్ లెక్కించేటట్లు చూడాలని బి. సుదర్శనం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతు కూలీలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

గోదావరిఖని, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) కేంద్ర ప్రభుత్వం రైతు కూలీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.శనివారం రామగుండం మండలం జనగామ, కమాన్ మండలం సుందిళ్ల ఐ.కె.పి. సెంటర్లను సందర్శించి రైతులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్టియు) రాష్ట్ర నాయకులు మాతంగి రాయమల్లు,జి.రాములు ,తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి(టి ఆర్ కె పి ఎస్) పెద్దపెల్లి జిల్లా నాయకులు ఎం. రామస్వామి మాట్లాడుతూ వారం రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమయిందని వాపోయారు. వేలాది ఎకరాలలో వరి,మొక్కజొన్న,పండ్ల తోటలు దెబ్బతిన్నాయని ,అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతే దేశానికి వెన్ను ముకఅని చెప్తున్న ప్రభుత్వాలు. రైతు పండించిన పంటకు క్వింటాలుకు పెట్టుబడి. రూ.3500 నుండి రూ.4000 వరకు అయితే ప్రభుత్వం నిర్ణయించిన



మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ. 2203 కాగా బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 ప్రకటించినప్పటికి ఈ ధరలు రైతుల కష్టానికి లభించే తాలు,పొల్లు కింద లెక్కలోకి కూడా రావన్నారు.క్వింటాల్ ధాన్యానికి రూ.3500. ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్, రైతు రుణమాఫీ,రైతు బీమా,ధరణి సమస్యలు,సబ్సిడీ ఎరువులు, రైతు ,రైతు కూలీలకు ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఐకెపి సెంటర్ లో రైతులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ దీపాలతో పాటు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని,రైతులకు నష్టం చేసే రైస్ మిల్లర్ల యజమానులు,దళారులపై. సంబంధిత అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, పకృతి బీభత్సం వల్ల సెంటర్లో ధాన్యానికి నష్టం వాటిల్లితే ప్రభుత్వమే భరించాలని, గత ప్రభుత్వం మాదిరిగా తేమ, మట్టి రాళ్లు,తాలు పేరుతో తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని, ధాన్యం సెంటర్లలో నిలువ ఉంచకుండా ఎక్కువ ఐ.కె.పి .సెంటర్లను ఏర్పాటు చేసి ధాన్యం నిల్వ ఉండకుంట.వెంట వెంటనే కొనుగోలు చేయాలని , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన ఉచిత హామీలపై ఆధారపడకుండా రైతుల సమస్యలపై రైతాంగ ఉద్యమ.పోరాటాలు నిర్వహించి రైతు సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు,బి. యాకన్న,జిఎం. ఉపేందర్,జి. వెంకటేష్, పి. లచ్చన్న పాల్గొన్నారు.

# నిర్విఘ్నంగా మై వేములవాడ ట్రస్ట్ సేవలు





**అన్నార్తులకు పేదలకు రగ్గులు, గొడుగుల పంపిణీ**

వేములవాడ, ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి): మై వేములవాడ ట్రస్ట్ సేవలు నిర్విఘ్నంగా సాగుతున్నాయి. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నగుబోతు జ్యోతి-రవీందర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పేదలకు, అన్నార్తులకు, యాచకులకు పదివేల రూపాయల విలువచేసే 100 రగ్గులు, 10 వేల రూపాయలు విలువచేసే గొడుగులు పంపిణీ చేశారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ నగుబోతు జ్యోతి- రవీందర్ దంపతులు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పేదలకు రగ్గులు గొడుగులు పంపిణీ చేయడం జరిగిందని, సహకారం అందించిన నగుబోతు రవీందర్ దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ట్రస్ట్ తరపున వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసూల శ్రీనివాస్, గంప మహేష్, ఈశ్వరగారి అభిలాష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**ఎలిగేడు, ధూళికట్ట, వడ్కాపూర్, వెంకట్రావుపల్లి గ్రామాలలో లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) ఏప్రిల్ - 27: రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని రావాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పేర్కొన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జూలపల్లి మండలంలోని వడ్కాపూర్, వెంకట్రావుపల్లి, ఎలిగేడు మండలంలోని ఎలిగేడు, ధూళికట్ట గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రిజిస్టర్లను, రసీదులను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే నమోదు చేసి మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత లేకుండా చర్యలు తీసుకో



వాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యాన్ని శుభ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జూలపల్లి, ఎలిగేడు తహసిల్దార్లు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దుప్పి మృతి

కథలాపూర్, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదంలో జనారణ్యంలోకి వచ్చిన దుప్పి మృతి చెందిింది. శనివారం ఉదయం కథలాపూర్ మండలం దుంపేట సమీపంలో అనుప రాజేష్ కు చెందిన వాహనం రోడ్డు దాటుతున్న దుప్పిని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దుప్పికి కథలాపూర్ పశు వైద్యాధికారి డాక్టర్ దివ్యశ్రీ పోస్టుమార్టాన్ని నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం జింక మృత దేహాన్ని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఘటనపై కార్ సీజ్ చేసి, కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు మృతి చెందిన దుప్పిని మెట్పల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.



## కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

కథలాపూర్, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను పక్కా అమలు చేస్తుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ భవిష్యత్తు ఉంటుందన్నారు. రైతుల సంక్షేమం కోసం కృషి చెసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆగస్టు నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేస్తుందని వివరించారు. బండి సంజయ్ మాటలు నమ్మవద్దని గెలిచిననాటి నుండి నేటికీ తన పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సూరమ్మ ప్రాజెక్ట్ నిర్మాణం ఊసే ఎత్తలేదన్నారు. బిజేపి భక్తి మాటలు నమ్మొద్దని అన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో దిక్కు లేదని ఎద్దేవా చేశారు. ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకను ఆప లేరని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు తోట్ల అంజయ్య, మండలాద్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, సీనియర్ నాయకులు ఉమ్మడి కరీంనగర్ డీసీసీ మెంబర్ చెదలు సత్యనారాయణ, కాంగ్రెస్ని పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కల్లెడ గంగాధర్, యూత్ నాయకులు సంతోష్, రేహాన్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.





### తాగునీటి ఎద్దడిని రాకుండా

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 27: ప్రజలకు నీటి ఎత్తడి రాకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా పరిషత్ సీఈవో నరేందర్ మండల పరిషత్ అధికారులకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో తాగునీటి ఎత్త టీ పై శనివారం రోజున సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు నీటి కొరత రాకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు అమ్మ ఆదర్శ పాఠశాలల బాగు కొరకు ఏర్పాటుచేసిన పాఠశాలల కమిటీ పనితీరును అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డిపిఎం సతీష్ బాబు ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి ఎంపిఓ గోవర్ధన్ ఏఈ మల్లేశం ఏపీవో మంజుల ఏపీఎం కనకయ్య సీనియర్ అసిస్టెంట్ రంగు రవి జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ హుస్సేన్ టైపిస్టు సతీష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రంగనాయకస్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్ ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం నీరుకుల్లలో శ్రీ రంగనాయక స్వామివారి రథోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవ వేడుకల్లో శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ రావు అంతటి అన్నయ్య గౌడ్ దామోదర్ రావు కోటగిరి విజేందర్ సాయిరి మహేందర్ దాసరి సతీష్ కోటగిరి రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## చేనేత కార్మికుడి కుటుంబానికి పరామర్శ



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు అడిచర్ల సాయి కుమార్ కుటుంబ సభ్యులను శనివారం ఏఐసిసి ఇంఛార్జి దిపాదాస్ మున్షీ, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, ఏఐసిసి సెక్రటరీలు రోహిత్ చౌదరి, విష్ణు నాథ్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావులు పరామర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ హామీ ఇచ్చారు. అడిచర్ల సాయికుమార్ కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని ,వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# ఒక్కసారి గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనవుతా

- **కాంగ్రెస్, బిజెపి లకు ఓటు వేస్తే అభివృద్ధి జరగదు.**
- **బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి**
- **ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.**





జమ్మికుంట, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) : కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకనువుతానని బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిపి జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఆయన వాకర్స్ ని కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్ అని తెలంగాణ అభివృద్ధి చెందింది కూడా కేసీఆర్ హయాంలోనే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు సొంతంగా ఏ నిర్ణయాలు తీసుకోలేరని అభివృద్ధి జరగాలంటే అది ఒక్క బిఆర్ఎస్ తోనే సాధ్యమని మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పార్లమెంటు ఎన్నికల్లో తనను కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుకను అవుతానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో పాటు వినోద్ కుమార్ ఉదయాన్నే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానానికి చేరుకొని అక్కడ వాకర్స్ తో మాట్లాడుతూ సరదాగా గడిపారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్యా చదువుకున్న గొప్ప వ్యక్తి వినోద్ కుమార్ అని అలాంటి వ్యక్తిని ఎంపీగా గెలిపిస్తే కరీంనగర్ పార్లమ ◌ెంటు మరింత అభివృద్ధి చెందుతుందని గతంలో వినోద్ కుమార్ ఆధ్వర్యంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని బిజెపి ఎంపీ బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలకు చేసింది ఏమీ లేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేస్తే బురదలో వేసినట్టే అని అభివృద్ధి జరగాలంటే ప్రశ్నించే గొంతుక కావాలని అలాంటి సత్తా వినోద్ కుమార్ కు ఉన్నదని ఆయన అన్నారు. అనంతరం గ్రౌండ్ ని చూసి త్వరలోనే వాకర్స్ కు ఎలాంటి ఇబ్బంది జరగకుండా మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. అనంతరం పట్టణంలో నడుస్తూ అందరిని పలకరిస్తూ ఉత్సాహంగా ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కే డి సి సి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, పిఎసిఎస్ చైర్మన్ పోనగంటి సంపత్, కౌన్సిలర్లు గాజుల భాస్కర్, భోగం వెంకటేష్, బచ్చు మాధవి శివశంకర్, ఎంపిపి దొడ్డే మమత – ప్రసాద్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు కడ వెరుగు మమత –మోహన్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

**రాష్ట్ర స్థాయి ర్యాంక్**
**సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం**
**యాదవ సంఘం మండల**
**అధ్యక్షుడు వాసరి రవి యాదవ్**



రాయికల్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): యాదవులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని యాదవ సంఘం మండల అధ్యక్షుడు వాసరి రవి యాదవ్ ప్రధాన కార్యదర్శి లాల్చావుల రాజేష్ యాదవ్ అన్నారు. రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్ లలితల కుమార్తె భూషణవేణి వైష్ణవి స్థానిక మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసించి ఎంపీసీలో1000 మార్కులకు గాను 983 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీనికి గాను మధ్య తరగతి కుటుంబంలో పుట్టి ఇటిక్యాల ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాలలో విద్యనభ్యసించి గ్రామ మండల జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింపచేసిన వైష్ణవినీ రాయికల్ మండల యాదవ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం భగవద్గీతను అందజేసి విద్యార్థినీనీ అభినందించారు. విద్యార్థినిని ప్రోత్సహించిన తల్లితండ్రులను ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ప్రభుత్వ విద్యా సంస్థలో చదివి రాష్ట్ర స్థాయిలో విద్యార్థిని రాణించడం శుభపరిణామం అని విద్యార్థులు యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకోనీ మంచి ఉన్నత హోదాలు పొందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు వేల్పుల స్వామియాదవ్, మండల నాయకులు ఆసరి మల్లేష్ యాదవ్, గడ్డం మల్లారెడ్డి యాదవ్, బుసనవెని శ్రీనివాస్ యాదవ్, బుసనవెని రమేష్ యాదవ్, బుసనవెని గంగరాజం, కొక్కెర చంద్ర శేఖర్ యాదవ్, నల్ల గంగారెడ్డి యాదవ్, కొక్కెర రాజు యాదవ్, నేతుల రాజేందర్ యాదవ్, ముక్కెర బీమయ్య యాదవ్, ఉపాధ్యాయులు ఏర్దండి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# జోరుగా ఇసుక అక్రమ రవాణా

**పగలు రాత్రి తేడా లేకుండా**
**పదుల సంఖ్యలో ట్రిప్పులు**
**అతివేగంతో దడ పుట్టిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు**

మంథని, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది రెవెన్యూ మైనింగ్ పోలీస్ శాఖల మధ్య సమన్వయ లోపం ఇసుక వ్యాపారులకు కాసులు కురిపిస్తుంది. జిల్లాలోని మంథని మండలం గుంజపడుగు శివారులోని గోదావరి నది నుంచి, గోపాల్ పూర్, చిన్న ఓదాల శివారులోని మానేరు నది నుంచి రోజు ఇసుక దందా జోరుగా సాగుతోంది. పగలు రాత్రి తేడా లేకుండా కొందరు జట్టుగా ఏర్పడి దందా సాగిస్తున్నారు.మంథని మండలంలోని గోదావరి, మానేరు నది తీరం నుంచి పగలంతా ఇసుకను డంపు చేసి రాత్రిపూట భవన నిర్మాణాలకు తరలిస్తున్నారు. మంథని మండలంలోని 20 ట్రాక్టర్లు రోజుకు 100 నుంచి 150 వరకు ఇసుక ట్రిప్పులు రవాణా చేపడుతున్నట్లు తెలుస్తోంది. మంథని పరిసర ప్రాంతాల్లో ఒక్క ట్రాక్టర్ ట్రిప్పు రూ. 3 వేల నుంచి దూరాన్ని బట్టి రూ.5 వేల వరకు విక్రయిస్తున్నారు. గ్రామ శివారు ప్రాంతాలు ఖాళీ ప్రదేశాలలో, వెంచర్లలో భారీగా డంపు చేస్తున్నారు. గోదావరి మానేరు నది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ లు గమ్యాన్ని చేరడానికి మితిమీరిన వేగంతో వెళ్తుండడంతో వాహనదారులు, కాలినడకన వెళ్లే జంకుతున్నారు. స్థానికులు ట్రాక్టర్లను నిలిపివేసి మందలించే ప్రయత్నం చేయగా అందరికీ మామూలు ఇచ్చామని మీ దిక్కున్న చోట చెప్పుకోవాలని ట్రాక్టర్ యజమానులు బెదిరించినట్టు తెలిసింది. రాత్రంతా ఇసుకను రహస్య ప్రాంతాల్లో డంపు చేసుకుని పొద్దంతా సరఫరా చేస్తున్నారు. ఈమధ్య మంథని మండలం సిరిపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు పట్టుకొని గ్రామపంచాయతీ ఆవరణలో కార్యదర్శికి స్వాధీనం చేశారు. అలాగే ముత్తారం మండలం ఖమ్మం పల్లి వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసులు విశ్వసనీయ సమాచారంతో ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నారు. ముత్తారం మండలం ఓడేడు మానేరు వాగులో ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల ట్రాలీలకు సాండ్ టాక్సీ అని రాసి ఉండడం గమనార్హం. అక్రమ ఇసుకను తరలించే ట్రాక్టర్లను, డంపులను పట్టుకున్నవి వేళ్ళ మీద లెక్కపెట్టే విధంగా ఉండగా గుట్టు చప్పుడు కాకుండా నడిచేవి కోకొల్లలు.ఇసుక మాఫియా చర్ల వల్ల ప్రభుత్వాదాయానికి భారీగా గండిపడి సహజ వనరులు తరలిపోవడం విచారకరం.

# కోరం లేక వాయిదా పడిన మండల సర్వసభ్య సమావేశం

- **హాజరైన ఒకే ఒక్కడు కో-ఆప్షన్ సభ్యుడు**
- **ప్రజా సమస్యల కంటే సొంతపనులే ముఖ్యం**
- **హాజరు కానీ ప్రజాప్రతినిధులు**
- **వాయిదా వేసిన ఎంపీపీ సరిగొమ్ముల పావని: వెంకటేష్**




జమ్మికుంట,ఏప్రిల్27( ప్రజా జ్యోతి): గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రతి మూడు నెలలకోసారి జరిగాల్సిన మండల సర్వ సభ్య సమావేశం శనివారం సభ్యుల కోరం లేక ఎంపీపీ సరిగొమ్ముల పావని –వెంకటేష్ వాయిదా వేశారు..ఇల్లందకుంట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సరిగోమ్ముల పావని– వెంకటేష్,ఎంపీడీవో జే. పుల్లయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా సభ నిర్వహనకు అవసరమైన ప్రజాప్రతినిధులు ఎంపీటీసీ సభ్యులు ఒక్కరు కూడా హాజరు కాలేదు..కేవలం ఒకే ఒక్కడు కో–ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ లాలూ మాత్రమే హాజరు కాగా దీనితో మండల సర్వసభ్య



సమావేశం నిర్వహించడానికి సరైన కోరం లేకపోవడంతో మళ్ళీ తేదిని ప్రకటించి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి వివిధ సమస్యలపై కులంకుశంగా చర్చించుతామని ఎంపీపీ సరిగొమ్ముల పావని –వెంకటేష్ తెలిపారు..మండల సర్వసభ్య సమావేశానికి సుమారు 21 ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతి 3నెలలకు ఒకసారి తమ శాఖల నివేదికలు సమర్పించాల్సి ఉండగా 12శాఖల అధికారులు మాత్రమే నివేదికలు ఎంపీడీఓ కార్యాలయంలో అందించడం తో తమ వీధుల పట్ల అధికారులకు ఎంత అంకితభావం ఉందొ దీనిని బట్టి కనిపిస్తుంది...పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా వివిధ గ్రామాలలో తాగునీటి సమస్య, దినసారి అవసరాలకు నల్లాల నీళ్లు లేక మండల ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రజా సమస్యల పై చర్చించాల్సిన ప్రజాప్రతినిధులు సభకు రాకుండా స్వంత పనులు చూసుకోవటం విడ్డూరంగా ఉంది.



## బండి విజయం కోసం విజయ సన్నాహక సమావేశం నిర్వహణ

ముస్తాబాద్ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు మేరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో శక్తికేంద్ర ఇంచార్జ్ లు,బూత్ అధ్యక్షులు,సీనియర్ నాయకులతో రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి హిందు టైగర్ బండిసంజయ్ కుమార్ విజయంకోసం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఆదివారం నుండి ప్రతి గ్రామంలో ఇంటిటికి తిరిగి గత పదేళ్లలో బీజేపీ చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్,జిల్లా అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,శ్రీనివాసరావు,ప్యాక్స్ డైరెక్టర్ ఎల్లగిరి మరియు శక్తి కేంద్ర ఇంఛార్జీలు వెంకటేష్, మహేందర్,రమేష్ రెడ్డి,జిల్లెళ్ళ మల్లేష్,కొలకృష్ణ,కాసోడి రమేష్,మీసాశంకర్,బాల్ రెడ్డి,కళ్యాణ్,చికోటి మహేష్,ఉరడి రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకుని ప్రచారం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శనివారం రాజీవ్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ. జీవన్ రెడ్డికి మద్దతుగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షాకీర్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన వాడవాడల తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.జీవన్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా గెలిస్తే మన వాడలన్నీ బాగుపడతాయని నియోజకవర్గమే అభివృద్ధి చెందుతుందని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,షఫీ, రాజమణి, కళావతి లతోపాటు భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



శంకరపట్నం,ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి)కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో శనివారం మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్త నాగరాజు తండ్రి మరియు చిట్ల రామక్క ఇటీవల మరణించగా వారి కుటుంబాల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వెలిచాల రాజేందర్ రావుని గెలిపించాలని కోరారు. అనంతరం ఐకెపి సెంటర్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు.తాలుపేరుతో మిల్లర్లు కొర్రీలు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇసాముద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు నేరేళ్ల సంతోష్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట తిరుపతిరెడ్డి, నాంపెల్లి తిరుపతి,పెంట సాంబయ్య,అన్నాడి తిరుపతిరెడ్డి,కల్లూరి సంతోష్, గాజుల మహేష్, రాయిని రమేష్,నల్ల వెంకట్ రెడ్డి,తుమ్మ వేంకటపతి,అయాన్,గూళ్ల పాపయ్య,ఆదిల్,వెంకట్రాజం, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలను రాజకీయంగా వాడుకున్న బీజేపీ, బీఆర్ఎస్

**చేనేత బట్టపై 12 శాతం జీఎస్టీ విధించిన బిజెపి ప్రభుత్వం**
**చేనేత రంగ అభివృద్ధికై ఎలాంటి ప్రణాళిక బీజేపీ రూపొందించలేదు**
**కార్మికులకు కొత్త పాలసి తీసుకొస్తాం**
**ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ**



సిరిసిల్ల, ఏప్రిల్ 27, (ప్రజాజ్యోతి): గత పది సంవత్సరాలలో సిరిసిల్లా ఎమ్మెల్యే, కరీంనగర్ ఎంపీలు సిరిసిల్ల పద్మశాలి కమ్యూనిటీకి ఏమి చేయలేదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. సిరిసిల్ల పట్టణంలో వరుస నేత కార్మికుల ఆత్మహత్యల నేపథ్యంలో బాధిత కుటుంబాలను శనివారం పరామర్శించారు. అనంతరం సిరిసిల్లా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ లు శవ రాజకీయాలు చేస్తున్నాయని అన్నారు. గత పది సంవత్సరాలలో ఎమ్మెల్యే కేటిఆర్ , ఎంపీ బండి సంజయ్ లు సిరిసిల్ల పద్మశాలి కమ్యూనిటీకి చేసింది ఏంలేదన్నారు. 26 వేయిల పవర్ లూమ్స్ ఉన్న సిరిసిల్లాలో నేత కార్మికులకు కేంద్ర బిజెపి,రాష్ట్ర బిఆర్ ఎస్ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి ప్రణాళికలను రూపొందించలేదని విమర్శించారు.బిఆర్ ఎస్,కేటిఆర్ పద్మశాలిలను కేవలం రాజకీయంగా వాడుకున్నారని అసహనం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వంలో సి.ఎం కేసిఆర్ కొడుకు కేటిఆర్ నేతన్నలకు చేసిందేమిలేదన్నారు. బిజెపి ప్రభుత్వం చేనేత బట్టపై 12 శాతం జీఎస్టీ వేసిందని, బతుకమ్మ చీరల బకాయి బిల్లులు గత బి ఆర్ ఎస్ సర్కార్ పాపమేనన్నారు.గత నాలుగు నెలల్లో ఐదుగురు కార్మికులకు చనిపోవడం భాధకరమని విచారం వ్యక్తం చేశారు.ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కొరకు కొత్త పాలసి తీసుకొస్తామని తెలిపారు. బిజెపి,బిఆర్ ఏస్ పార్టిలు శవ రాజకీయాలు మానుకొని, చేనేత కార్మికులను ఆదుకోవడానికి ముందుకు రావాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద బిఆర్ ఎస్ పెట్టిన బకాయిలు తీరుస్తున్నామన్నారు. అనంతరం రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేతన్నల ఆత్మహత్యలు దురదృష్టకరమన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆత్మహత్యలు వద్దు – బతకడం ముద్దు అని నేతన్నల పక్షం నిలుచుంది మేమేనని గుర్తుచేశారు. ప్రభుత్వం మీద బిఆర్ ఎస్ పెట్టిన బకాయిలు తిరుస్తున్నామని,రాజకీయాలు ఎప్పుడైనా చేయోచ్చని, ముందు నేతన్నల కు ధైర్యంగా ఉంచే ప్రయత్నం చేద్దామని హితవు పలికారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి కేవలం బతుకమ్మ చీరల మీదే ద్యాస ఉండేదని, గతంలో మా ప్రభుత్వంలో నేతన్నలకు 12 వేల అంత్యోదయ కార్డులు ఉండేవని,వాటిని ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించారు.అవి ఉంటే ఇప్పుడు 35 కిలోల బియ్యం వచ్చేవి కావా? అని అగ్రహం వ్యక్తం చేశారు. జీఓ నంబర్ 1 ద్వారా బట్టలు ఆర్డర్ ఇవ్వడానికి గతంలో కంటే అదనంగా ఇచ్చేలా మా పాలసీ ఉంటుందని,ఎన్నికల కోడ్ ఉండడం వల్ల ఆగిపోయిందని,ప్రభుత్వం మంచి పాలసీ తీసుకోవడానికి,ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ప్రొడక్ట్ పెంచుతామని,వారికి అధిక పని కల్పిస్తామని హామి ఇచ్చారు.చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని, దయచేసి ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు.ఇది ప్రతిపక్షాలు చేసిన తప్పని,నాలుగు నెలల్లో మేము చేసిన పాలనలో ఈ ఆత్మహత్యలు జరగలేవని ,బిఆర్ ఎస్ సరైనా విధానాలు లేకపోవడం వల్లే చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, విష్ణు నాథ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్,మానకొండుర్ నియోజకవర్గ ఏమ్మేల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,నాగుల సత్యనారాయణ, చొప్పదండి ప్రకాశ్ ,సంగీతం శ్రీనివాస్ , వైద్య శివప్రసాద్ ,మ్యాన ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాప్‌లపై ఉక్కుపాదం



**నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాప్ లకు విక్రయిస్తే చర్యలు తప్పవు**
**సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 27, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాప్ లకు నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాప్ లకు విక్రయిస్తే చర్యలు తప్పవని సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల డిఎస్పీ మాట్లాడుతూపార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో, పట్టణాల్లో ఉన్న బెల్ట్ షాప్ లపై దాడులు నిర్వహించి 96 కేసులల్లో 4,60,623 రూపాయల విలువ గల 760 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 109 కేసులల్లో 5,17,123 రూపాయలు విలువ గల 957 లీటర్ల మద్యం సీజ్ చేసి ఉక్కుపాదం మోపడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ఇండ్లలో, హోటల్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, కిరాణా షాపులలో, ఇతర దుకాణాలలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వైన్స్ యజమానులు కూడా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు.

## సిరిసేడు చెక్ పోస్ట్ వద్ద పట్టుబడ్డ నగదు సీజ్



**1లక్ష 50వేలు నగదు సీజ్**
**సరైన ఆధారాలు లేనిది 50వేలు మించి తీసుకెళ్లరాదు**
**రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్**

జమ్మికుంట, ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు ఎల్లమ్మ గుడి వద్ద ఏర్పాటు చెసిన చెక్ పోస్ట్ వద్ద రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్, స్టాటికల్ సర్వేలెన్సు టీం అధికారులు వాహనాలు తనిఖీ చేస్తుండగా సిద్దిపేటకు చెందిన పృథ్వీరాజ్ పల్సర్ ద్విచక్ర వాహనం లో 1,50,000 నగదు పట్టుబడిందని తెలిపారు.. ఈ నగదు కి సంబంధించిన ఆధారాలు అడుగగా సదరు వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోడంతో ఆ నగదు మొత్తాన్ని సీజ్ చేసి ఉన్నత అధికారులు పంపిస్తున్నట్లు ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు..

## ఎంపీ ఎన్నికల్లో అధిష్టానం ఆదేశించిన వారికి ఎంఐఎం మద్దతు

**అధినేత అసదుద్దీన్ గెలుపు కోసం హైదరాబాద్ లో ప్రచారం నిర్వహించిన అహ్మద్ హుస్సేన్**

కరీంనగర్, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి : ప్రస్తుతం జరగబోయే సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో అధిష్టానం ఎవరికి ఆదేశిస్తే వారికే ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా శాఖ మద్దతు నిస్తుందని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఎంఐఎం పార్టీ అధినేత భారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ సూచనల మేరకు అమెరికా పర్యటన అర్ధాంతరంగా ముగించుకొని గులాం అహ్మద్ హైదరాబాద్ తిరిగి వచ్చారు. శుక్రవారం ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని మర్యాద పూర్వకంగా కలిశారు. గత రెండు రోజుల నుంచి అసదుద్దీన్ ఒవైసీ గెలుపు కోసం హైదరాబాద్ యాఖుత్ పుర అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్, కరీంనగర్ జిల్లా ఎంఐఎం ఇంచార్జి యాసర్ అర్ఫాత్, నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీతో కలిసి గులాం అహ్మద్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల అంశంపై తమ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ తో మాట్లాడడం జరిగిందని ఎవరికి మద్దతునివ్వాలో అనే విషయం త్వరలో చెబుతామని తమ అధినేత చెప్పారన్నారు. అధిష్టానం ఆదేశించిన వారికి తమ మద్దతు ఎన్నికల్లో ఉంటుందన్నారు. దేశంలో రాష్ట్రంలో మతతత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య బద్ధమైన పాలన అందించే వారికే తమ పార్టీ మద్దతు ఉంటుందని చెప్పారు మతతత్వ పాలనకు వ్యతిరేకంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ఎంఐఎం పార్టీ ఎల్లవేళల కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## మీ సహకారంతో పాఠశాల ప్రగతి వైపు నడుస్తుంది

**ప్రెసెంట్ పాఠశాలల అధిపతి జెడ్పిటిసి**

కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 27: ప్రజల సహాయ సహకారంతో పాఠశాల పురోగతివైపు నడుస్తుందని మీ సహకారం ఎల్లవేళలా ఉంటే మరింత ముందుకు తీసుకెళ్లి క్రమశిక్షణ గల విద్య బోధన చేస్తామని పొడికొట్టిన రీసెంట్ పాఠశాలల అధిపతి హయాజ్ జెడ్పిటిసి తిరుపతి రెడ్డిలు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున క్రిసెంట్ పాఠశాలల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సూపర్లను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నజీర్ కరాటే మాస్టర్ సదానందం ఉప సర్పంచ్ సదాటి కరుణాకర్ రావు రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## మృతుని కుటుంబానికి పరామర్శ 25 కిలోల బియ్యం అందజేత

జ్యోతి నగర్ ,(ప్రజా జ్యోతి) , ఏప్రిల్ 27: పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం ఎన్టిపిసి పరిధిలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన మేకల రవికుమార్ (29) ఇటీవల వడ దెబ్బ కారణంగా మృతి చెందగా విషయం తెలుసుకున్న సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తన బృందంతో శనివారం నాడు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా 25 కిలోల బియ్యం అందజేసి, మృతుని చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ మేకల రవికుమార్ వడదెబ్బతో చనిపోవడం బాధాకరమని, మృతుడి వృద్ధ తల్లిదండ్రులను ప్రభుత్వం ఆదు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, చీదూరు వసంతరావు, మధు, దుర్గం రాంప్రసాద్, సిద్ధ శంకర్ , మేరుగు నగేష్, రాంపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ లో గురుకుల కళాశాల విద్యార్థినీల ప్రతిభ




వేములవాడ, ఎప్రిల్ 27, (ప్రజాజ్యోతి): ఇంటర్ పరీక్షల్లో వేములవాడ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే. ప్రదీప ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసిలో సీహెచ్ వర్షిత 953/1000, బైపిసి లో కె నవ్య 917/1000, కె అక్షయ 917/1000, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో ఎం.అమూల్యనిది 449/470, ఎన్.అఖిల సాయి 438/470 ఇ.వైషవి 425/470, పి. స్పందన, 425/470. జి.లిఖిత 422/470. డి.నిక్షిత 412/470, బైపిసి లో ఎస్.మేఘన 428/440.సీహెచ్ పల్లవి 418/440, బి.సాత్విక 417/440.డి.అక్షయ 411/440, కె.శృతి 410/440 ఎం.సుచరిత 400/440 సాధించినట్లు ఆమె తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం 72 శాతం, ప్రథమ సంవత్సరం లో 72 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ బి.దివ్య శ్రీ, ఎ. రజని, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ట్రైలర్ మాత్రమే చూపిందని, ముందు ముందు పూర్తిస్థాయిలో 70mm చూపిస్తాం

### ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు



ముత్తారం ఏప్రిల్ ,27 (ప్రజా జ్యోతి): మండలంలో పలు గ్రామాల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు మరియు మండలంలో పలు దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం మానేరు వాగులో కూలిన వంతెనను సందర్శించారు మండలం లోని మచ్చుపేట, పోతారం, మైదంబండ గ్రామాలలో ప్రజలను ఉద్దేశించి ఐటీ. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గడ్డం వంశీ ని గెలిపించాలని, ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి దఫాలో స్థలం ఉండి ఇల్లు లేని వారికి, రెండో దఫాలో ఇళ్ల నిర్మా ణానికి భూ సేకరణ చేపడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటాం అని అన్నారు మానేరు వాగు పై నిర్మించిన వంతెన కూలిపోయిన విషయంలో కెసిఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఎవరి పని వారు చేస్తేనే చక్కటి ఫలితం ఉంటుందని ఆయన అన్నారు. మానేరు వంతెన నిర్మాణం నాసిరకం పనులతో చేపట్టారని, వంతెన నిర్మాణంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు జాగ్రత్త చర్యలు తీసుకోలేదని ఆరోపిం చారు. లక్ష కోట్లతో చేపట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు కృంగి పోయింది, ఓడేడు మానేరు వాగు లో నిర్మించిన వంతెన గాలికి పడి పోయింది. వంతెన కూలిన ఘటనలో ముఖ్యమంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని, సంబంధిత కాంట్రాక్టర్ అధికా రులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు మంథని నియోజకవర్గంలో ముందు ముందు కచ్చితంగా 70 ఎంఎం సినిమా చూపిస్తామని ఆయన అన్నారు ముత్తారం మండలం కు విచ్చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీనీ ఘనంగా స్వాగతం పలికి శాలు వాలతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సూపర్ సదానందం మాజీ జెడ్పిటిసి జగన్మోహన్రావు పి ఎస్ సి చైర్మన్ అల్లాడి యాదగిరిరావు సీనియర్ నాయకులు బుచ్చారావు. మండలంలోని గ్రామాల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## అభివృద్ధి చేయమంటే అక్షింతల పేరుతో రాజకీయమా?



కొడిమ్యాల , ఏ ప్రిల్2 7 , ( ప్రజాజ్యోతి) : అ భివ ృద్ధి చేయమంటే అక్షింతల పేరు మీద రాజకీయం చేస్తున్నా రని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల కేంద్రంలో శనివారం రోజున స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుతో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి బాట పట్టాల్సిన యువతను బండి సంజయ్ మతం మత్తులోకి తీసుకెళ్తున్నాడని,అక్షింతల పేరు మీద రాజకీయం చేస్తు న్నారని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని పిల్లిశాపనార్థాలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు.కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేస్తామని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారు.మానకొండూరు ఎంఎల్ఏ సత్యనా రాయణ మాట్లాడుతూ వినోద్ కుమార్ స్థానికుడు కాదని స్థానికుడైన రాజేందర్ రావు ఓటు వేయాలని కోరారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అండ దండలతో అదని ద్వారా దేశంలోకి పెద్ద మొత్తంలో మత్తు పదార్థాల రవాణా జరుగుతుందని ఆరోపిం చారు.ప్రధాని నరేంద్ర మోడీని ఉద్దేశించి మాట్లాడుతూ ఆలీ విలువ తెలియని మనిషికి తాళి విలువ ఎలా తెలు స్తుందనీ ప్రశ్నించారు.గాలికి దీపం పెట్టీ దేవుడా అని మొక్కితే జీవితంలో ముందుకు వెళ్ళమని కష్టపడి చదు వుకొని జీవితంలో పైకి రావాలని యువత ఉద్దేశించి ప్రసంగించారు.దేవుడు పేరు మీద ఓట్లు అడిగే బీజేపీ పార్టీనీ శ్రీ రాముడే అధ:పాతలంలోకి తొక్కివేస్తారనీ.గుండెలో భక్తి ఉండాలి గుడిలో దేవుడుం డాలని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్య కర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## పోచమ్మ గుడిలో విగ్రహం ప్రతిష్టాపన ఉత్సవాలు

రాయికల్, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి): రాయికల్ మండ లంలోని ఒడ్డెలింగాపూర్ గ్రామంలో నిర్మితమైన పోచమ్మ ఆలయంలో శనివారం నాడు పోచమ్మ పోతురాజు బలిపీఠం సారలమ్మ నీరలమ్మ ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేములవాడ వేదపండితులు కె. రాజేంధర్ శర్మ పర్యవేక్షణలో ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా విగ్రహాల ఊరేగింపు యాగశాల ప్రవేశం జలాధివాసం మంటపారాధన అగ్ని ప్రతిష్ట హోమం జరిగాయి. ఈ కార్యక్రమంలో తాజ మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి నాయకులు అనుపురం రాజన్న సింగిల్ విండో డైరెక్టర్ నాగుల మల్లయ్య, యాచమనేని దీపక్ రావు, గడ్డం రాజారెడ్డి సూర పాపయ్య, భక్తులు గ్రామస్తులు అర్చకులు చొప్పకట్ల కార్తీక్, నందగిరి భాను, గోవిందుల శ్రీనివాస్, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

శంకరపట్నం,ఏప్రిల్ 27( ప్రజా జ్యోతి) : కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో శనివారం మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్త నాగరాజు తండ్రి మరియు చిట్ల రామక్క ఇటీవల మరణించగా వారి కుటుంబాల్ని పరా మర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వెలిచాల రాజేందర్ రావుని గెలిపించాలని కోరారు. అనంతరం ఐకెపి సెంటర్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు.తాలుపేరుతో మిల్లర్లు కొర్రీలు పెడితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇసాము ద్దీన్, గ్రామ శాఖ అధ్యక్షుడు నేరేళ్ల సంతోష్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట తిరుపతిరెడ్డి, నాంపెల్లి తిరుపతి,పెంట సాంబయ్య,అన్నాడి తిరుపతి రెడ్డి,కల్లూరి సంతోష్, గాజుల మహేష్, రాయిని రమేష్,నల్ల వెంకట్ రెడ్డి,తుమ్మ వేంకటపతి,అయాన్,గూళ్ల పాపయ్య,ఆదిల్,వెంకట్రాజం, తదితరులు పాల్గొన్నారు.